ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 12.11.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపు జరిగే కేరళలోని వయనాడ్ లోక్ సభ, చలకర శాసనసభ స్థానానికి, అస్సాంలో 5 శాసనసభ స్థానాల ఉప ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.
2. మహారాష్ట్ర, ఝార్ఖండ్ శాసనసభ ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. బిజెపి సీనియర్ నాయకులు, ప్రదానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఈ రోజు మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేయనున్నారు.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేటి నుంచి దాద్రా, నగర్ హవేలి, డామన్, డయ్యులలో పర్యటిస్తారు.
4. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈరోజు ఉజ్జయినిలో కాళిదాస్ సమారోహ్ ను ప్రారంభిస్తారు. పర్యటనలో భాగంగా లూథియానా లోని పంజాబ్ విశ్వవిద్యాలయాన్ని ధన్కర్ సందర్శిస్తారు.
5. ఈరోజు ప్రజాప్రసార సేవా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

……………………………………………………

## TELANGANA CM – ESMA

తెలంగాణలో ధాన్యం సేకరణ సమయంలో రైతులకు ఇబ్బంది కలిగించే వారిపై కఠిన చర్య తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే మిల్లర్లపై కూడా నిత్యావసర సేవల నిర్వహణ చట్టం ఎస్మా ప్రయోగించాలని కూడా ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇబ్బందులు కలిగించే సంఘటనల

గురించి అందిన సమాచారం మేరకు నిన్న ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసే విషయంలో రైతులను మోసం చేయటం, తప్పుదోవ పట్టించటం, వేదించటం వంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం సేకరణ సజావుగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను కోరారు.

NSD

**KALIDAS SAMAROH- UJJAIN**

మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినిలో 66వ అఖిల భారతీయ కాళిదాస్ సమారోహ్ ను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈ రోజు లాంఛనంగా ప్రారంభిస్తారు. గవర్నర్ మంగూబాయి పటేల్, ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ కార్యక్రమంలో పాల్గొంటారు. పలువురు విద్వాంసులను ఈ సందర్భంగా సత్కరిస్తారు. ఈ నెల 18వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవంలో మహకవి కాళిదాసు సాహిత్యంపైన, పలు ఇతర అంశాలపైన చర్చలు సాగుతాయి. 2022-23 సంవత్సరానికి కాళిదాసు సమ్మాన్ పురస్కారాలను కూడా ప్రదానం చేయనున్నారు.

NSD

**SOUTH CENTRAL RAILWAY**

దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని వివిధ రైళ్ళల్లో గతనెల 1వ తేదీ నుంచి ఈ నెల 10 మధ్య పండుగ సీజన్ లో మూడు కోట్లకు మంది పైగా ప్రయాణించారు. గత సంవత్సరం పండుగ సీజన్ తో పోలిస్తే ఈసారి కనీసం 8 లక్షల మంది అదనంగా ప్రయాణించారని అధికారులు తెలిపారు.

NSD

**SL- GENERAL ELECTION**

శ్రీలంకలో గురువారం సార్వత్రిక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సుమారు 13 వేల నాల్గు వందల పోలింగ్ కేంద్రాలలో కోటి 70 లక్షల మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 22 జిల్లాల్లో 196 స్థానాల్లో 8 వేల 800 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

NSD

**Jharkhand**

మహారాష్ట్ర, ఝార్ఖండ్ ల్లో శాసనసభ ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతుంది. మహరాష్ట్రలో

బిజెపి సీనియర్ నాయకులు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ, ఇతర పక్షాల సీనియర్ నాయకులు ఈ రోజు పలు జిల్లాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. నరేంద్ర మోదీ ఈ రోజు ఛంద్రాపూర్ జిల్లా, చిమ్మూర్, సోలాపూర్, పూనాల్లో ఎన్నికల సభల్లో ప్రసంగిస్తారు. హోం మంత్రి అమిత్ షా ముంబైలో 2 చోట్ల బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. మరో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లాతూర్, బీడ్, జల్నా, నాగ్పూర్ లలో ప్రచారం చేస్తారు. రాహుల్ గాంధీ బుల్ధానా జిల్లాలో ఛిఖాలి, గోండియాలలో మహారాష్ట్ర వికాస్ అఘాడీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించనున్నారు. ఎన్ సిపి అధినేత శరద్ పవార్, శివసేన, యుబిటి నాయకుడు ఆదిత్య ఠాక్రే, ఎమ్ ఎన్ ఎస్ అధినేత రాజ్ ఠాక్రే తదితర నాయకులు తమతమ అభ్యర్థుల పక్షాన ప్రచారం చేస్తారు.

NSD

**JHARKHAND-ELECTION**

ఝార్ఖండ్‌లో తొలి దశ అసెంబ్లీ ఎన్నికలకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ దశలో నలభై మూడు నియోజకవర్గాలకు రేపు పోలింగ్ జరగనుంది. పోలింగ్ బృందాలను వారి వారి ప్రాంతాలకు పంపుతున్నారు. 225 సమస్యాత్మకమైన బూత్‌లకు గాను 194 పోలింగ్ బూత్‌లకు పోలింగ్ పార్టీలు ఇప్పటికే చేరుకున్నాయి, భారత వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా మిగిలిన 30 బూత్‌ల పోలింగ్ అధికారులను ఈరోజు పంపనున్నారు. ఈ సమస్యాత్మక బూత్‌లు ఐదు జిల్లాల్లో పశ్చిమ సింగ్‌భూమ్, లతేహర్, లోహర్దగా, గర్వా, గుమ్లా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 15,344 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు.

NSD

**PREZ-UT VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కేంద్ర పాలిత ప్రాంతమైన దాద్రా, నగర్ హవేలీ, డామన్, డయ్యూలలో ఈరోజు నుండి మూడు రోజులపాటు పర్యటిస్తారు. తన పర్యటన మొదటి రోజున రాష్ట్రపతి జాంపూర్‌లోని ఏవియరీ, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, డామన్‌లోని నిఫ్ట్ క్యాంపస్‌లను సందర్శిస్తారు. రెండో రోజున రాష్ట్రపతి సిల్వాస్సాలోని నమో వైద్య విద్య, పరిశోధన ఇన్‌స్టిట్యూట్‌ను సందర్శిస్తారు. ఈ పర్యటన సందర్భంగా రాష్ట్రపతి వివిధ విద్యాసంస్థల

విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషించనున్నారు. ద్రౌపది ముర్ము జండా చౌక్ స్కూల్‌ను ప్రారంభించి, సిల్వాస్సాలో జరిగే బహిరంగ కార్యక్రమంలో ప్రసంగిస్తారు. డయ్యూలోని భారత నౌకాదళ నౌకా ఐఎన్ఎస్ ఖుక్రీ మెమోరియల్‌ని కూడా రాష్ట్రపతి సందర్శిస్తారు.

NSD

## VP-PUNJAB VISIT

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ ఈరోజు లూథియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు. 2024 అంతర్జాతీయ సదస్సు  ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు: వాతావరణ మార్పులు, ఇంధన పరివర్తనల నేపథ్యంలో అగ్రిఫుడ్ వ్యవస్థలను మార్చడం ఇతివృత్తంగా ఈ సమావేశం  జరుగుతుంది. పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ కూడా సదస్సులో పాల్గొంటారు. తర్వాత, నగరంలోని సత్ పాల్ మిట్టల్ స్కూల్ లో 32వ జాతీయ అవార్డుల ప్రధానోత్సవ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆయన సంభాషించనున్నారు.

NSD

## KERALA-BYPOLLS

కేరళలో వయనాడ్ లోక్ సభ స్థానానికి, చలకర రిజర్వ్ డ్ శాసనసభ స్థానానికి రేపు జరిగే ఉప ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ రోజు పోలింగ్ సామాగ్రితో సిబ్బంది తమతమ స్థానాలకు చేరుకుంటున్నారు. వయనాడ్ లో ఇటీవలి ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ రాజీనామా చేయడంతో ఆ పార్టీ ముఖ్య నాయకురాలు ప్రియాంక గాంధీ యుడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బిజెపి తరపున నవ్య హరిదాస్ మరో 16 మంది పోటీల్లో ఉన్నారు. 1354 పోలింగ్ కేంద్రాల్లో సుమారు 14 లక్షల 71 వేల 700 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

NSD

## ASSAM-BYPOLLS

అస్సాంలో 5 శాసనసభ స్థానాల ఉపఎన్నికలకు రేపు పోలింగ్ జరగనుంది. సుమారు 9 లక్షల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో నిలిచిన 34 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఒక

వెయ్యి 78 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

NSD

**PUBLIC SERVICE-BROADCASTING DAY**

ఈరోజు ప్రజాప్రసార సేవా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1947 సంవత్సరంలో ఇదే రోజున మహాత్మాగాంధీ ఢిల్లీలోని ఆకాశవాణి స్టూడియో నుంచి ప్రసంగం చేశారు. దేశవిభజన సందర్భంలో నిరాశ్రయులైన వారు హర్యానాలోని కురుక్షేత్రలో తాత్కాలిక నివాసం ఏర్పరచుకోగా గాంధీజీ వారిని స్వయంగా కలుసుకోలేకపోయారు. తమ సందేశాన్ని రేడియో ద్వారా ఆయన అందించాలని అనుకున్నారు. ఆ విధంగా ఆకాశవాణి ద్వారా ప్రసంగించారు. ఢిల్లీ ఆకాశవాణి కేంద్రంలో ఈ సందర్భంగా ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

NSD

**RAJNATH-DELHI DIALOGUE (EARLY)**

భద్రతకు పొంచి ఉన్న ప్రమాదాలకు, మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా పటిష్ట వ్యూహాలను రూపొందించుకోవలసిన అవసరం ఉందని రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఈ రోజు కొత్త ఢిల్లీలో జరిగిన ఢిల్లీ రక్షణ చర్చా ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కొత్త వ్యూహాలు రూపొందించటంలో నూతన ఆవిష్కరణ, ప్రతికూలతలను ఎదుర్కొనే సామర్థ్యం అనివార్యమని ఆయన చెప్పారు.

NSD

**SHUKLA::AARTI MP-I 12.11.2024**

**TELANGANA CM - ESMA**

Telangana Chief Minister Revanth Reddy has directed concerned officials to take strong action against those who create problems for farmers while procuring paddy. The Chief Minister asked officials to use the Essential Services Maintenance Act (ESMA) against millers if necessary. He spoke with them yesterday soon after receiving information about the incidents of some people creating trouble for farmers across the state. The Chief Minister asked the officials to take strong action against incidents like

cheating, misleading and harassing farmers during paddy procurement. The Chief Minister also said District Collectors should take appropriate measures to ensure the smooth procurement of paddy throughout the state.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0730**

**SHUKLA::AASHISH MP-I 12.11.2024**

**KALIDAS SAMAROH- UJJAIN**

Vice President Jagdeep Dhankhar will formally inaugurate the 66th Akhil Bhartiya Kalidas Samaroh at Ujjain in Madhya Pradesh today. Governor Mangubhai Patel and Chief Minister Dr. Mohan Yadav will also be present on the occasion. Artists who preserve literary and artistic heritage will be honored in the event which will run till 18th November. There will also be discussions on many other topics including the literature of Mahakavi Kalidas. Along with this, Kalidas Alankaran Samman will also be given for the year 2022-2023.

**PRASHANT SHARMA/BHOPAL/MAIL/0710**

**SHUKLA::AASHISH MP-I 12.11.2024**

**SOUTH CENTRAL RAILWAY**

About three crore passengers have travelled through the South-Central railway (SCR) network during the festival season from 1st of last month till 10th of this month. The SCR authorities have informed nearly eight lakh additional passengers travelled in comparison to last year during the same period.

The SCR zone has operated 860 special train services during the festival season in addition to the regular train services to clear the extra rush of passengers. This is 37 per cent higher than that of the 626 special trains operated during the same period last year.

During the festival season of Dussehra, Diwali and Chhath puja, huge numbers of passengers travel towards Eastern states like West Bengal, Odisha, Jharkhand, Bihar among others and Northern States like Uttar Pradesh, Haryana, Delhi. These special trains have been operated on popular routes from major stations like Secunderabad, Hyderabad, Kacheguda to destinations like Shalimar, Jaipur, Hisar, Gorakhpur, Shirdi, Nizamuddin among others.

The authorities also informed that the SCR made extensive arrangements for safe and hassle-free travel by rail users including

operating additional ticket counters at major stations, strengthened the deployment of Railway Protection Force (RPF), ensuring sufficient food items at catering stalls, extensive CCTV monitoring, awareness campaign to the public on facilities and frequent announcements, setting up of signage boards and temporary shelters in circulating areas among others.

**MS LAKSHMI/HYDERABAD/MAIL/0712**

**SHUKLA::AASHISH MP-II 12.11.2024**

**SL- GENERAL ELECTION**

Campaigning for General Elections in Sri Lanka ended midnight last night as the island nation moved into a silent period. All campaign activities until election day now stand prohibited as per the election laws in Sri Lanka. More from our correspondent:

**[V/C- AHMED FAROOQI]**

***Polling for the general election will be held on Thursday between 7 am and 4 pm at over 13,400 polling stations where the 17 million electorate will exercise their right to vote. Over 8800 candidates are in the fray to be elected through 196 seats from 22 electoral districts and 29 national list seats. The Election Commission has said that over 75000 police personnel have been deployed for the election process across the island. The elections are expected to set the tone for the country's political future under the leadership of President Dissanayake. Sri Lanka had elected NPP candidate Anura Kumara Dissanayake as the president in September this year. Days after assuming office, Mr. Dissanayake dissolved the Parliament making way for snap elections. Dr. Ahmed Muyeen Farooqi/Colombo.***

**DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/0708**

**SB:: KAMINI DP-I 12.11.2024**

**ASSAM-BYPOLLS**

In Assam, all preparations have been made for the by-polls tomorrow in five Assembly seats. Over 9 lakh voters can decide the political fate of 34 candidates. A total of 1 thousand 78 polling booths have been set up. Adequate security personnel have been deployed to ensure peaceful polling in all the 5 Assembly seats including Samaguri. The Samaguri Assembly seat has witnessed several pre-poll violence incidents. Our Correspondent reports that all the seats are likely to have a straight contest between the

ruling BJP, Asom Gana Parishad, United People's Party Liberal (UPPL) alliance and Congress.  The AAP has fielded candidates in 2 seats while Bodoland in one. Former cops to kins of sitting MPs all are in fray in the by-polls . In Samaguri seat , Congress has given ticket to the son of Dhubri Lok Sabha MP while at Bongaigaon seat , NDA has fielded the wife of Barpeta MP . Senior BJP leader and Chief Minister Himanta Biswa Sarma, Union Minister Sarbananda Sonowal, Asom Gana Parishad President Atul Bora , Congress MPs Gaurav Gogoi and Rockybul Husein have campaigned in the by-polls for their candidates.

<><><>

**MANAS/GUWAHATI/MAIL/1120 HRS**

**SB:: KAMINI** **DP-I** **12.11.2024**

**KERALA-BYPOLLS**

In Kerala, all preparations are in place for the by-elections tomorrow in the Wayanad Lok Sabha constituency and the Chelakkara reserved Assembly constituency. The distribution of polling materials is underway today in both constituencies. A high profile contest is on the cards in Wayanad, with Congress party's  Priyanka Gandhi making her electoral debut under the United Democratic Front (UDF) banner.  Challenging her is CPI's Sathyan Mokeri of the Left Democratic Front (LDF) , and BJP's Navya Haridas of the NDA. A total of 16 candidates are in the fray. The constituency has 1,354 polling stations, of which 11 are marked as sensitive.  Of the total  14,71,742 voters in the constituency, 7,46,684 are women.

Special arrangements have been made for voters affected by the July landslides.  Three  polling booths at Chooralmala and Meppady have been set up and free bus services have been arranged by the Kerala State Road Transport Corporation. The election follows the resignation of Rahul Gandhi who chose to represent Rae Bareli, after he won from both the seats in the last General Elections.

In the Chelakkara Assembly constituency, six candidates are contesting, with the main battle between U R Pradeep of the LDF, Remya Haridas of the UDF, and K Balakrishnan of the NDA. The constituency has 2,13,103 voters, including 1,11,197 women and three transgenders. 14 polling booths in the constituency are classified as sensitive.

Chelakkara bypoll is being held following the resignation of former State Minister K Radhakrishnan, who was elected to the Lok Sabha from Alathur in the last General Elections.  In a related incident, the election

surveillance squad seized ₹25 lakh from a vehicle in Cheruthuruthy. Investigations are underway to trace its source.

**<><><>**

**Raj Mohan/Kochi/MAIL/1140 HRS**

**SB DP-I 12.11.2024**

**PUBLIC SERVICE-BROADCASTING DAY**

Public Service Broadcasting Day is being observed today. The day is celebrated every year to commemorate the only visit of Mahatma Gandhi to the studio of Akashvani in Delhi in 1947. The Father of the Nation addressed the displaced people, who had temporarily settled at Kurukshetra in Haryana after partition.

A REPORT...........

**77 years ago, it was Diwali day, when Mahatma Gandhi couldn't visit the people displaced by Partition and stationed at Kurukshetra in Haryana. He decided to convey his message through Radio. This was Gandhiji's first and last live broadcast at Akashvani on this day in 1947. Gandhiji began his speech saying, "My brothers and sisters who are suffering.**

**(S/B-MAHATMA GANDHI )**

**Gandhiji said that he saw the medium of radio as Shakti, the miraculous power of God.**

**With Diwaker, Sumit Saha, Akashvani News Delhi.**

A Special programme is organised in the premises of Akashvani Delhi to mark the occasion today.

**<><>ANUPAM/DIWAKER/1142 HRS**

**SB DP-I 12.11.2024**

**RAJNATH-DELHI DIALOGUE (EARLY)**

Defence Minister Rajnath Singh today stressed on adaptive defence strategies to effectively deal with the changing dynamics of warfare and security threats. Speaking at the inaugural event of Delhi Defence Dialogue in New Delhi today, the Minister said, adaptive defence is not merely a strategic choice but a necessity. He said, country's vision of adaptive defence must be founded on flexibility, innovation, and resilience, and the nation must be prepared for all future contingencies.

**(S/B- RAJNATH SINGH)**

**<><><> Bhupendra/1205 HRS**

**SHUKLA MP-I**

**12.11.2024**

**PREZ-UT VISIT**

President Droupadi Murmu will undertake a three-day visit to the Union Territory of Dadra and Nagar Haveli and Daman and Diu beginning today. On the first day of her tour, the President will visit the Aviary at Jampore, Government Engineering College and NIFT Campus in Daman. On the second day, she will visit NAMO Medical Education and Research Institute in Silvassa.

During her visit, the President will interact with the students and faculty of various educational institutions. She will also inaugurate Zanda Chowk School and address a public function at Silvassa. She will also visit INS Khukri Memorial in Diu.

**CB/PALLAVI/0432**

**SHUKLA::AASHISH MP-I 12.11.2024**

Assembly elections. Forty-three constituencies will go to polls in this phase tomorrow.

Polling parties are being sent to their respective areas for the first phase of polling in Jharkhand. Out of 225 sensitive booths polling parties have already reached at 194 polling booth yesterday through Indian Air Force Helicopters. Polling officials of the remaining 30 booths will be sent today.These sensitive booths are located in five districts of West Singhbhum, Latehar, Lohardaga, Garhwa, and Gumla districts. Altogether 15,344 polling booths have been set up across the State. Over two hundred companies of security forces have been deployed in respective areas to ensure trouble free polls. Overall 683 candidates including 73 women are in the fray. More than one crore 37 lakh voters will decide the political fortune of these candidates.

Second phase of polling will held on 20th of this month in 38 constituencies. Counting of votes will be taken up on 23rd November.

<><><>